చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

ప్రజా రక్షణకు సహకరించాలి

చిలిపిచెడ్, నవంబర్ 29: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులతోపాటు మండలంలో జరుగుతున్న ఘటనలపై ఎస్సై నర్సింహులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేసి చోరీలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేయాలన్నారు. గ్రామాల్లో ఏమైనా జరిగితే పోలీసులు వెంటనే చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

శివ్వంపేట, నవంబర్ 29: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మండల కమిటీని శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, జిల్లా కార్యదర్శులు రవి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చక్రుసింగ్, ఉపాధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్, ఆసియా ఫర్వీన్, ప్రధాన కార్యదర్శిగా కనకరాజు, కోశాధికారిగా రాజు, ఆడిట్ కమిటీ కన్వనర్‌గా రాములు, ఎఫడబ్ల్యూఫ్ కన్వీనర్‌గా సంతోష్‌కుమార్, వాట్ కన్వీనర్‌గా రవీందర్ రెడ్డి, కార్యదర్శిలుగా సూర్య, ప్రదీప్‌రెడ్డి, షాబుద్దీన్, భాస్కర్, సుబ్బారెడ్డి, లక్ష్మణ్ రావు, శ్రీనివాస్, నవీన్, ఆం జనేయులు, అభిలాషను ఎన్నుకున్నారు.

జ్ఞానమే ఆడపిల్లలకు ఆభరణం

మెదక్ అర్బన్, నవంబర్ 29: జ్ఞానమే ఆడ పిల్లలకు నిజమైన ఆభరణమని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో మెదక్ పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో మహిళల రక్షణ-సైన్స్, మూఢ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మెదక్ డీఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...సమాజంలోని మూఢ నమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బింగించాలన్నారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

శివ్వంపేట, నవంబర్ 29: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని మాల్యతండాకు చెందిన రాట్ల రంజ్యా(60) ఈనెల 27న కొత్త సెల్ కొనుక్కొని వస్తానని శివ్వంపేటకు వెళ్లి సాయంత్రమైనా ఇంటికి రాలేదు. రెండు మూడు రోజులకోసారి ఇంటికి వస్తాడని భావించిన కుటుంబీకులు అతడిని వెతకలేదు. శుక్రవారం చింతచెరువులో రాట్ల రంజ్యా మృతదేహాన్ని గమనించిన పలువురు పోలీసులకు, కుటుంబీకులకు సమాచారం అందించారు. ఈ విషయమై మృతుడి భార్య రాట్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

శివ్వంపేట, నవంబర్ 29: మానసిక స్థితి సరిగాలేక ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి కథనం ప్రకారం.. శివ్వంపేటకు చెందిన చుక్క కృష్ణ చిన్న కుమారుడు స్వామిప్రదీప్ (18) తూప్రాన్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. మూడేండ్ల క్రితం సైకిల్‌పై నుంచి పడగా మెదడులో రక్తం గడ్డకట్టి అప్పుడప్పుడు డిప్రెషన్‌కు లోనవుతాడు. గురువారం మానసిక స్థితి బాగలేక ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడు. ఉదయం గమనించిన కుటుంబీకులు శవాన్ని కిందకుదించగా అప్పటికే ప్రాణం పోయిందన్నారు. మృతుడి తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

సజీవ దహనం కేసులో

ముగ్గురి అరెస్టు

రామాయంపేట, నవంబర్ 29: మహిళ సజీవ దహనం కేసులో మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు. గురువారం రాత్రి ఆయన మాట్లాడుతూ..బాణామతి చేసిందనే అనుమానంతో గతనెల 4న కాట్రియాల గ్రామానికి చెందిన 9మంది ద్యాగల ముత్తవ్వను మంత్రాలు చేస్తుందనే నెపంతో కర్రలతో దాడిచేసి పెట్రోల్ పోసి హత్య చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు 5న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. మరో ముగ్గురు పరారీలో ఉండడంతో పూర్తి విచారణ జరిపి వారిని కూడా అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

మెదక్‌లో ఫొటో గ్యాలరీని వీక్షిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

మెదక్‌లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

మెదక్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

ధూంధాంగా దీక్షా దివస్



మెదక్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

- మెదక్‌లో తెలంగాణ తల్లి, అమరవీరుల స్తూపం వద్ద నివాళులు
- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- కళాకారుల ఆటపాటలతో పండుగ వాతావరణం
- తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికిన దీక్షా దివస్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం
- తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికిన రోజు: మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించింది దీక్షా దివస్ : నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్, నవంబర్ 29(నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికిన రోజు దీక్షా దివస్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించారు. అమరుల స్తూపం వద్ద నివాళులర్పించి...కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దీక్షా దివస్ వద్ద ఉద్యమ సమయంలో చేసిన పోరాటాల చిత్రపటాల గ్యాలరీని ప్రారంభించి ఫొటోలను వీక్షించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ...2001లో కేసీఆర్ ఉద్యమాన్ని చేపట్టారో అప్పటి నుంచే ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. కేసీఆర్ వెంటే ఉండి ఎన్నో పాదయాత్రలు చేశామని, ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు పాల్గొన్నామని తెలిపారు. అప్పటి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు ఉన్నా భయపడలేదని, కేసులు పెడితే జైలుకు వెళ్లామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో అడ్డంకులు ఎదురైనా కేసీఆర్ భయపడలేదని, దీక్షా దివస్ కార్యక్రమాన్ని పూనుకొని ఆమర ణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. నా స్వ ప్నం.. నా ధ్యేయం తెలంగాణ సాధననే బయలుదేరిన కేసీఆర్..2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. 14 ఏండ్లు అలుపెరుగని పోరాటంతో ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై ప్రత్యర్థులు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను వ్యతిరేకించాలని సూచించారు. ఏడాది తిరక గముందే కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఉద్యమ కాలం నాటి ఘటనలను, కేసీఆర్ త్యాగాలను, రాష్ట్ర సాధన పోరాటాన్ని నేటి తరానికి మనం వారసత్వంగా అందించాల్సిన కర్తవ్యం మన ముందుందని తెలిపారు. కేసీఆర్ లేకుంటే అసలు తెలంగాణ పదమే లేదన్న విషయాన్ని నేటి యువతకు చెప్పాలని పిలుపునిచ్చారు.

శివ్వంపేట: సైకిల్‌పై దీక్షా దివస్‌కు వస్తున్న కేసీఆర్ అభిమాని పాత్లోత్ అమీన నాయక్

సువర్ణక్షరాలతో లిఖించింది: సునీతారెడ్డి

తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ప్రారంభించిన ఉద్యమం తెలంగాణ వచ్చేంత వరకు కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. కేటీఆర్ ఆదేశాల మేరకు దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. చాలా మంది మాట్లాడుతున్నారు సోనియాగాంధీ వల్ల తెలంగాణ వచ్చిందని.. అది నిజం కాదు నేను కూడా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని గుర్తు చేశారు. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. తెలంగాణలో ఎక్కడైనా కేసీఆర్ సమావేశం పెడితే తాను టీవీల్లో చూశానని చెప్పారు. అంతటి గొప్ప వ్యక్తి కేసీఆర్ అని, అలాంటిది రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ రోజు యావత్తు తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటుందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసుగుచెందుతున్నారని తెలిపారు. రైతు రుణమాఫీ లేదు.. రైతు భరోసా, మహిళలకు రూ.2500, పెన్షన్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉండి, ఆదుకుంటుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లను గెలిపించుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కిశోర్, జయరాజ్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్, ప్రభురెడ్డి, గడ్డమీది కృష్ణాగౌడ్, జుబేర్ అహ్మద్, నవీన్, ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు, కో కన్వీనర్ లింగారెడ్డి, ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు హరికృష్ణ, నార్సింగి మాజీ ఎంపీపీ సుజాత, మెదక్, నర్సాపూర్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, జిల్లాలోని 21 మండలాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మెదక్‌లో జై తెలంగాణ, జైజై కేసీఆర్ అని నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిలిపిచెడ్‌లో దీక్షా దివస్‌లో భాగంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్‌లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చిన్నగొట్టిముక్ల నుంచి మెదక్ దీక్షా దివస్‌కు తరలుతున్న గులాబీ శ్రేణులు



మెదక్‌లో నిర్వహించిన దీక్షా దివస్‌కు తరలివచ్చిన గులాబీ శ్రేణులు

చిన్నశంకరంపేట నుంచి మెదక్ దీక్షా దివస్‌కు బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిన్నశంకరంపేట భాగీర్థిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేటలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

ఎగ్జిబిట్లను తిలకిస్తున్న అతిథులు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 29: విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డీఈవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ..నూతన ప్రయోగాలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని, అందుకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. నేటి ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానమే కీలకమని, సైన్స్‌పరంగానే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగలన్నారు. అనంతరం ఎగ్జిబిట్లను కలెక్టర్ రాహుల్‌రాజ్, డీఈవో రమేశ్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సహాసినిరెడ్డి, సైన్స్‌అధికారి రాజిరెడ్డి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు తిలకించారు. కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, రాజ్‌కుమార్, జడ్పీసీఈవో రాజ్‌కుమార్, అకడమిక్ అధికారి సుదర్శనమూర్తి, విద్యాధికారులు, సంఘాల నేతలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మత్తు పదార్థాలను దహనం చేస్తున్న అధికారులు

మెదక్ అర్బన్, నవంబర్ 29: ప్రతిఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ.19,86,750 విలువ గల ఆల్పాజోలం, 3 కిలోల 988 గ్రాముల ఎండు గంజాయి, 122.293 కిలోల గంజాయి, 33 కిలోల 450 గ్రాముల గంజాయి చాక్లెట్లను దహనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 12 కేసుల్లో నిందితుల నుంచి సీజ్ చేసిన నిషేధిత మత్తు పదార్థాలను ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం న్యాయస్థాన అనుమతి తీసుకొని , జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులైన అదనపు ఎస్పీ మహేందర్, సాయుధ దళ డీఎస్పీ రంగనాయక్ , డీసీఆర్బీ సీఐ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★గౌడ్స్ మ్యారేజ్ బ్యూరో యందు పని చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్ కావలెను. ఆఫీస్ అడ్రస్: మెదక్ రోడ్, సాయిరాం హాస్పిటల్ 4th ఫ్లోర్. జీతం: 6,000/- నుండి 8,000/- వరకు. కాంటాక్ట్ నెంబర్: 9666699765, 9550525975.
NT-Tirupathi

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఎ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సకాలంలో రుణాలు మంజూరు చేయాలి

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): సకాలంలో రుణాలు మంజూరు చేసి ప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలని బ్యాంకర్లకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంక్ కంట్రోలర్, జిల్లాలోని డీసీసీ, డీఎల్ఆర్సీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల పంట రుణమాఫీ అమలులో బ్యాంకర్ల సేవాదృక్పథం అభినందనీయమని, అదే వరవడి కొనసాగిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయానికి, మహిళా సాధికారత లక్ష్యంగా రుణాలు మంజూరుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, గతేడాది కంటే మెరుగైన లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి, ఎస్సీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖ రుణ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వార్షిక ప్రణాళిక ప్రకారం వివిధ రంగాల్లో రూ.5,857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, రూ.2646 కోట్లు (45.18%) రుణాలు ఇచ్చారన్నారు. ఇందులో వ్యవసాయేతర రుణాల లక్ష్యం రూ.3671 కోట్లు ఉండగా రూ.1663 కోట్లు (45.30%) మంజూరు చేశారని, పంట రుణాల లక్ష్యం రూ.2274 కోట్లు ఉండగా, రూ.973 కోట్లు (42.78%) మంజూరు చేశారన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేశ్, డీఆర్‌డీవో శ్రీనివాసరావు, ఎల్డీఎం నరసింహమూర్తి, డీడీఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఎల్డీవో ఆర్బీఐ పల్లవి, ఆర్సేటీ డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్, వాణిజ్య, సహకార, ఆర్ఆర్‌బీ బ్యాంకుల కంట్రోలర్స్, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ రాస్తారోకో

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 29: గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ శుక్రవారం బస్‌డిపో వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుడు ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని మండిపడ్డారు. వసతి గృహాలు, గురుకులల్లో కనీస వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం ఫుడ్ పాయిజన్ కావడంతో ఎంతో మంది విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని, ఒకే ఏడాదిలో 886 మంది ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారన్నారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యశాఖకు మంత్రి లేడని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వసతి గృహాల, గురుకుల విద్యార్థుల జీవితాలను బాగు చేయాలన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

రామాయంపేట, నవంబర్ 29: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి, వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. భోజనం వండే కార్మికులు చేతులను శుభ్రం చేసుకుని వంటలు చేయాలన్నారు. భోజనానికి కల్తీ నూనెలు, కరాబైన నిత్యావసర సరుకులు వాడవద్దన్నారు. వంట పాత్రలు, సామగ్రిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు సంతోశ్, శంకర్, రాజు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, **KONDAL SUBBURI** S/o. GANAPATHI Government Servant at MPUPS Manthoor (V), Narsapur (M), Medak Dist., T.S. I have changed my name from KONDAL PERIKA to **KONDAL SUBBURI.**

CHANGE OF NAME

I, **KRISHNA NEERUDI** S/o. NARSAIAH Government Servant at Primary School, Narayanpur (V), Narsapur (M), Medak Dist., T.S. I have changed my name from KRISHNA MALA to **KRISHNA NEERUDI**